తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

గురువారం 18 జూన్ 2026

పేజీలు : 8

Follow :


# సోలార్ శక్తితో ఆదాయం - జన ఔషధితో ఆరోగ్య భద్రత

○జనరి క్ మెడిసిన్ కేంద్రంలో ఔషధాలను పరిశీలిస్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి

○ సోలార్ ప్లాంట్ ను పరిశీలిస్తున్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి

○ సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో లాభాలు అర్థించండి ○ జనరిక్ ఔషధం కేంద్రాలను వినియోగించుకోవాలి

**చొప్పదండి ,జూన్ 17 (జనంసాక్షి);**
సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున లాభాలు ఆర్జించే అవకాశం ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలన పురస్కరించుకొని చొప్పదండి పట్టణంలో పీఎం కోసం పథకం కింద ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్ ను చొప్పదండి సహకార సంఘంలో ఏర్పాటు చేసిన జన ఔషధ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. జన ఔషధి కేంద్రానికి వస్తున్న ఆదరణ పై ఆరా తీశారు. బయట సాధారణ మెడికల్ షాపులలో దొరికే మందులు జన ఔషధ కేంద్రాలు 50 నుంచి 8వ శాతం వరకు తక్కువ ధరకు అందుబాటులో లభిస్తాయని, అందరూ వీటిని వాడుకోవాలని సూచించారు. అతి తక్కువ ఖర్చుతో జన ఔషధిలో మందులు అందుబాటులో ఉన్నాయని, వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం చొప్పదండి శివారులో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ సందర్శించారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అయిన ఖర్చు, రుణం వివరాలను



సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సోలార్ ప్లాంట్ ద్వారా ఒక్కో సహకార సంఘానికి ఏటా 50 లక్షల ఆదాయం సంపాదించే అవకాశం ఉందని రాష్ట్రంలో ఇప్పటి వరకు 5 సోలార్ ప్లాంట్లు మాత్రమే ఏర్పాటు అయ్యాయని అన్నారు . అందులో కరీంనగర్ లోని చొప్పదండిలో ఏర్పాటైంది కాగా మిగిలినవి పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు అయ్యాయన్ని రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాలు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని ఆదాయం సమకూర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఎవరైనా వ్యక్తిగతంగా పెట్టుకుంటే **మిగతా 2లో**

## తాగు నీటి కోసం యువకుడి వినూత్న నిరసన

### వారంరోజులుగా తాగునీరు బంద్.. సమస్య చెప్పినందుకే అవమానకరంగా మాట్లాడారని యువకుడి ఆవేదన

**సిరికొండ జూన్ 17 (జనం సాక్షి):**



సిరికొండ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన బందెల ధర్మపురి తన ఇంటికి గత వారం రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపులో తెలియజేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్‌కు ఫోన్ చేసినప్పటికీ స్పందించలేదని పేర్కొన్నారు. దీంతో గ్రామంలోని వాట్సాప్ గ్రూప్ సభ్యుడు కనుగొందుల మురళికి ఫోన్ చేసి సమస్య వివరించగా, గ్రూపులో ఎందుకు సందేశం పెట్టావని ప్రశ్నించారని ధర్మపురి ఆరోపించారు. గతంలో కూడా ఇలాంటి సమస్యలను గ్రూపులో తెలియజేయడం ద్వారా అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని చెప్పినా, తనకు నేరుగా వచ్చి చెప్పలేదని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు.
ఇటీవల సర్పంచ్ తన ఇంటి వద్దకు వచ్చి సమస్యను తెలుసుకున్నారని, నీటి సరఫరా కోసం ఏర్పాటు చేయాల్సిన గేట్ వాల్వ్‌ను సరైన ప్రదేశంలో కాకుండా వేరే చోట ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం తన ఇంటికి పూర్తిగా నీటి సరఫరా నిలిచిపోయిందని వాపోయారు. ఈ విషయాన్ని మళ్లీ మురళికి తెలియజేయగా, సర్పంచ్‌కు ఫోన్ చేయాలని, తనకు ఎందుకు ఫోన్ చేశావని మాట్లాడినట్లు చెప్పారు. సమస్య పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్యాలయానికి రావాలని కోరగా, తాను హైదరాబాద్‌లో ఉన్నానని చెప్పారని, అనంతరం తనతో అనుచితంగా మాట్లాడారని ధర్మపురి ఆరోపించారు. గ్రామంలోని ప్రజా సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పరిష్కరించాలని, తాగునీటి సమస్యకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. "సమస్య చెబితే పరిష్కారం చూపాలి గానీ, ప్రశ్నించిన వారిని అవమానించడం సరికాదు" అని ధర్మపురి ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం..

## సింగిరెడ్డిపల్లె ప్రజల పాలిట శాపం..!

○ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 11 కెవి విద్యుత్ వైర్లు తొలగింపు, షిఫ్టింగ్ కు రూ.18 లక్షలు చెల్లించిన సింగరేణి

○ ఏడాది గడిచిన పూర్తికాని పనులు ○ మంత్రి మందలించిన మారని అధికారుల పనితీరు..!

**మంథని, ( జనంసాక్షి ) :**
విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం.. మంథని డివిజన్ పరిధిలోని రామగిరి మండలం సింగిరెడ్డి పల్లె భూ నిర్వాసితుల, గ్రామ ప్రజల పాలిట శాపంగా మారింది. తమ భూములపై 11 కెవి విద్యుత్ వైర్లు ఉండడంతో తాము ఇండ్లు నిర్మించుకోలేకపోతున్నామని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి సింగిరెడ్డి పల్లె భూ నిర్వాసితులు, గ్రామస్తులు ఏడాది క్రితం తీసుకువెళ్లగా.. మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు 11 కెవి విద్యుత్ వైర్లు తొలగింపు, షిఫ్టింగ్ కు ఆర్జీ వన్ సింగరేణి జిఎం లలిత్ కుమార్ నేతత్వంలో రూ.18 లక్షలు సింగరేణి చెల్లించింది. సింగరేణి సంస్థ విద్యుత్ శాఖ కు డబ్బులు చెల్లించి ఏడాది గడిచిన అధికారుల నిర్లక్ష్యంతో పనులు నేటికీ పూర్తి కాలేదు. ఈ విషయాన్ని ఇటీవల చందనాపూర్ గ్రామానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి సింగిరెడ్డి పల్లె గ్రామస్తులు తీసుకువెళ్లగా వెంటనే విద్యుత్ శాఖ మంథని డిఈ కి మంత్రి శ్రీధర్ బాబు ఫోన్ చేసి మాట్లాడారు. ఏడాది గడిచిన పనులు పూర్తి చేయకపోవడంపై మంత్రి శ్రీధర్ బాబు విద్యుత్ శాఖ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేసి వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు మందలించి నెల రోజులు గడుస్తున్న విద్యుత్ శాఖ అధికారుల పనితీరు మాత్రం



మారకపోవడం శోచనీయంగా మారింది..!. మంత్రి ఆదేశించిన విద్యుత్ శాఖ అధికారులు ఈ లెవెన్ కె.వి షిఫ్టింగ్ పనులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించడం హాట్ టాపిక్ గా మారింది. ఈ 11 కెవి విద్యుత్ లైన్ షిఫ్టింగ్ జరగకపోవడంతో.. పాత లెవెన్ కె.వి విద్యుత్ ఫోల్లు ఒక పక్కకు ఒరిగి విద్యుత్ లైన్లు ప్రమాదకరంగా మారాయి. అసలే వర్షాకాలం.. గాలివానకు విద్యుత్తు స్తంభాలు నేలకొరిగి, విద్యుత్ వైర్లు తెగిపడితే ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం పొంచి ఉంది. దీంతో ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందో అని గ్రామ ప్రజలు బిక్కుబిక్కుమని కాలాన్ని వెల్లడిస్తున్నారు. మరోపక్క ఈ పాత లెవెన్ కె.వి విద్యుత్ లైన్ షిఫ్టింగ్ ఆలస్యం కావడంతో సింగరేణి భూ నిర్వాసితులు నిర్మించుకుంటున్న సుమారు పాతిక ఇండ్లు సైతం ఎక్కడికిక్కడ నిలిచిపోయాయి. దీంతో సింగిరెడ్డి పల్లె సింగరేణి భూ నిర్వాసితులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు మొద్దు నిద్ర విడి.. 11 కెవి విద్యుత్ లైన్ సెట్టింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సింగిరెడ్డిపల్లి గ్రామస్తులు భూనిర్వాస్తులు డిమాండ్ చేస్తున్నారు. మరి ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు పనులను పూర్తి చేస్తారా.. లేదా వేచి చూడాల్సిందే..!

# సింగరేణి ఏరియా హాస్పిటల్‌ను సందర్శించిన కల్వకుంట్ల కవిత..

### సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అవసరం అని వ్యాఖ్య

**గోదావరిఖని, జనంసాక్షి :**
గోదావరిఖనిలోని ఆర్ జీ-1 సింగరేణి ఏరియా హాస్పిటల్ను కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్య సిబ్బందితో భేటీ అయ్యి, వారికి ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణి హాస్పిటల్‌లో గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల స్థాయి సౌకర్యాలు ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానం కారణంగా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విధానం రద్దు చేయాలన్నదే తమ విధానమని తెలిపారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచడం, నర్సింగ్ సిబ్బంది ప్రమోషన్లు వంటి అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని ఆమె చెప్పారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌కు రిఫర్ చేసే సమయంలో కార్మికులపై అధిక ఖర్చుల భారం పడుతోందని, అవసరమైన వైద్యం పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.
సింగరేణికి ఎయిమ్స్ తరహా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు అవసరమని, అది సాధ్యమయ్యే వరకు రిఫరల్ వ్యవస్థలో కార్మికులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. సింగరేణి హాస్పిటల్‌లో అందుతున్న సేవలు వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది కృషి వల్లే సాధ్యమవుతున్నాయని పేర్కొని వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## సోలార్ శక్తితో ఆదాయం - జన ఔషధితో ఆరోగ్య భద్రత



9 శాతం వడ్డీతో రుణం లభిస్తుది. సక్రమంగా కడితే 3 శాతం మినహాయింపు ఉంటుందని సోలార్ ప్లాంట్ పెట్టుకోవాలంటే 3 ఎకరాల స్థలం అవసరం అని అన్నారు. తద్వారా 1 మెగావాట్ కరెంటు ఉత్పత్తి అవుతుందని. ఏటా పెద్ద ఎత్తున ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉందని, భూమి లభ్యత కలిగిన వారు వెంటనే సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మండల అధ్యక్షులు మొగిలి మహేష్, కౌన్సిలర్లు రాజన్నల రాజు ,జిట్ట మంగ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు గొల్ల గట్టయ్య , గుండేటి శివశంకర్ మండల ప్రధాన కార్యదర్శిలు కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్, చల్ల అనుష్ మాజీ సర్పంచ్ గుంట రవి, మాజీ ఎంపిటిసి తోట కోటేష్, , యువ మోర్చా మండల అధ్యక్షులు పెద్ది వీరేశం గంగు సంపత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఏనుగు దామోదర్ రెడ్డి, కళ్లెం మనీష్ రెడ్డి ,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మడిపల్లి రాజు, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు తిరుపతి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య మాజీ మండలం అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, బత్తిని ప్రశాంత్,ఊకంటి నరసింహారెడ్డి , గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, గుర్రం సమరసింహారెడ్డి, విలాసాగరం అంజయ్య జక్కుల శంకర్, దొంతి సారపు సంపత్, గాండ్ల సతీష్,అంజయ్య, రాపల్లి శ్రీనివాస్, దుశాంత్ రెడ్డి, అనుకారి సాయి కృష్ణ, గుండె వెంకటేష్, సింగసాని రాములు, గస్కంటి రవి, సాదుల రమేష్, దయ్యాల శేఖర్ , వెంకటరమణ, గాండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ లు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ కుమార్

**కమ్మర్పల్లి జూన్ 17(జనంసాక్షి )**

ఉప్లూర్ గ్రామ ఉపసర్పంచ్ తక్కూరి ముత్యం నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మినరల్ చైర్మన్ ఈరవత్రి అనిల్,రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ,హాజరై ముత్యం దంపతులకు నూతన గృహంలో సుఖశాంతులు, ఐశ్వర్యం,ఆనందం నిండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య,గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్,డీసీసీ ప్రధాన కార్యదర్శి ఏలేటి మోహన్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు సుంకేట రవి ,డీసీసీ నాయకులు తిప్పిరెడ్డి శ్రీనివాస్,పడిగేల ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

### నిమ్స్ లో వైద్య చికిత్సకు ఎల్వోసీ అందజేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 17: జనం సాక్షి**

ఇందూరు నియోజకవర్గంలోని పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని, అవసరమైన వారికి నిమ్స్ లో ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎల్వోసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. నగరంలోని మార్వాడి గల్లీకు చెందిన ఎన్. రేఖ క్యాన్సర్ వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో నిమ్స్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో రూ. 5లక్షల ఎల్వోసీ వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను కాపాడటమే తన లక్ష్యమన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రోగికి తక్షణ సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వెయ్యి లీటర్ల పాల ఉత్పత్తే లక్ష్యంగా పని చేస్తా..

○ లంబడిపల్లె కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా చందబోయిన సంపత్ యాదవ్ ఎన్నిక..

○ డైరెక్టర్ గా చందబోయిన రాజు..



**చిగురుమామిడి జూన్ 17(జనంసాక్షి):** మండలంలోని లంబాడిపల్లె గ్రామ కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా చందబోయిన సంపత్ యాదవ్ ను,డైరెక్టర్ గా చందబోయిన రాజు యాదవ్ ను బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంపత్ యాదవ్ మాట్లాడుతూ పాల కేంద్రం అధ్యక్షుడిగా తనపై నమ్మకంతో నాలుగవసారి ఎన్నుకున్న పాల ఉత్పత్తిదారులకు ధన్యవాదాలు తెలిపారు. 210మంది పాల ఉత్పత్తిదారులు ఉన్నారని రోజుకు 500లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుందని,వెయ్యి లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా నిరంతరం పని చేస్తానని చెప్పారు. ప్రతి ఇంటికి ఒక గేదెను పెంచుకునేలా రైతులను ప్రోత్సహిస్తానని, వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను పెంపొందించు కుంటే ఆరోగ్యవంతమైన పాలతోపాటు, మంచి ఎక్సర్సైజ్ ఉంటుందని చెప్పారు. కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు సహకారంతో పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తారని సంపత్ యాదవ్ పేర్కొన్నారు. యాదవ సంఘం అధ్యక్షుడిగా, పాలకేంద్రం అధ్యక్షుడిగా ప్రజలకు మంచి సేవలందిస్తూ అందరి మన్నలను పొందుతున్నారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధ్యక్షుడిగా సంపత్ యాదవ్,డైరెక్టర్ గా రాజు యాదవ్ ల ఎన్నిక పట్ల ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్,ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షుడు నక్క నాగరాజులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చందబోయిన రాజు,శ్యామకూర మోహన్ రెడ్డి,కాటంమల్లారెడ్డి,ఐరెడ్డి అనంతరెడ్డి,జెట్టి కుమారస్వామి,చందబోయిన బాలయ్య,కర్ర అశోక రెడ్డి,చందబోయిన పరశు రాములు,పింగిలి రామ్ రెడ్డి పాలకేంద్రం కార్యదర్శి ఆది శ్రీకాంత్,పాలఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.60 లక్షలు మంజూరు

### మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎస్.ఎస్. అన్వర్



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద రూ.60 లక్షలు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన నిధుల్లో గొల్లపల్లి గ్రామానికి రూ.5 లక్షలు, గుండారం గ్రామానికి రూ.5 లక్షలు, కమాన్‌పూర్ గ్రామానికి రూ.20 లక్షలు, నాగారం గ్రామపంచాయతీ పరిధిలో నాగారానికి రూ.5 లక్షలు, లింగాలకు రూ.5 లక్షలు కలిపి రూ.10 లక్షలు, పేరపల్లి గ్రామానికి రూ.5 లక్షలు, రొంపికుంట గ్రామానికి రూ.10 లక్షలు, సిద్దిపల్లి గ్రామానికి రూ.5 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధుల ద్వారా గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కమాన్‌పూర్ మండల అభివృద్ధికి మంత్రి శ్రీధర్‌బాబు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎస్.ఎస్. అన్వర్ కొనియాడారు.

## జూన్ 20న జాతీయ లోక్ అదాలత్

### కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**కరీంనగర్ టౌన్, జూన్ 17 ( జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని అన్ని కోర్టుల్లో జూన్ 20, 2026 (శనివారం) నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్ ద్వారా న్యాయ వివాదాలను వేగంగా, సులభంగా, పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునే అవకాశం కల్పించబడుతుందని పేర్కొన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న లేదా కోర్టు ముందుకు రానున్న రాజీ పడదగిన కేసులను ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మోటార్ వెహికల్ చట్టానికి సంబంధించిన వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, చిట్‌ఫండ్ కేసులు తదితర అంశాలను ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసుల్లో తీర్పు తుది నిర్ణయంగా పరిగణించబడుతుందని, అప్పీల్ అవసరం ఉండదని ఆమె తెలిపారు. దీంతో కక్షిదారులు సమయం, ధనం, శ్రమను ఆదా చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలనుకునే కక్షిదారులు సంబంధిత కోర్టులు, న్యాయవాదులు లేదా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. అలాగే రాజీ పడదగిన క్రిమినల్ కేసులకు సంబంధించి ఆసక్తి ఉన్న వారు సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించి లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. జిల్లాలోని ప్రజలు, కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని తమ వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని కె. రాణి విజ్ఞప్తి చేశారు.

## ఫుడ్ పాయిజన్ కు గురైన పిల్లలను పరామర్శించిన బి,ఆర్,ఎస్ నాయకులు



**సిరిసిల్ల టౌన్ జూన్ 17 (జనంసాక్షి)**

మంగళవారం రోజున తంగళ్ళపల్లి మండలం కే.సీ,ఆర్ నగర్ లో దాదాపు 35 మందికి పైగా విద్యార్థులు పానీపూరి తిని స్వస్థతకు గురికాగా బాధిత చిన్నారులను సిరిసిల్ల జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నిన్నటి రోజు నుండి ఒక్కొక్కరు దాదాపు 20 మంది విద్యార్థులు ప్రధాన ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న బి,ఆర్,ఎస్ నాయకులు సివిల్ ఆసుపత్రికి చేరుకుని విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, బి,ఆర్,ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి ఎం,సీ, ఎస్, చైర్ పర్సన్ జిందం కళ లు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు ఎప్పటికప్పుడు చికిత్స అందిస్తున్నారని వివరించారు విద్యార్థులు బయట ఆహారం తీసుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని బయట తిండికి దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. పార్టీ పరంగా ఎలాంటి సహాయమైన అందించడానికి తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. వీరి వెంట బి,ఆర్,ఎస్ నాయకులు చీటీ నర్సింగ రావు, గజ బింకార్ రాజన్న, కౌన్సిలర్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## కరీంనగర్ జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ క్లర్క్ సాగర్ కు ఆర్థిక సహాయం



**కరీంనగర్ లీగల్,జూన్ 17 (జనంసాక్షి) :** కరీంనగర్ బార్ అసోసియేషన్ క్లర్క్ ఆరెల్లి సాగర్ గౌడ్ 2026 మే 30న టూ వీలర్ పై తన స్వంత ఇంటికి వెళ్లుచుండగా సింగపూర్ గ్రామం వద్ద ఫీట్స్ వచ్చి బండి పై నుండి రోడ్డు మీద పడిగాయపడ్డారు. బుధవారం రోజు గాయపడ్డ సాగర్ కు కరీంనగర్ బార్ అసోసియేషన్ లోని కొంత మంది న్యాయవాదులు సాగర్ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం రూ. 42,016 లను, కరీంనగర్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సుంకే దేవకిషన్ చేతుల మీదుగా సాగర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సుంకె దేవకిషన్ మాట్లాడుతూ... సాగర్ కు ఆర్థిక సహాయం చేసిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

# త్రిశక్తి క్షేత్రంలో ఆధ్యాత్మిక వైభవం.. 19న వార్షికోత్సవ వేడుకలు

○జూన్ 18న కరీంనగర్‌కు రానున్న విద్యారణ్య భారతి స్వామి

○వార్షికోత్సవ వేడుకలకు హాజరుకానున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

○ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్ర సహిత చండీ హోమంతో ఆధ్యాత్మిక సందడి



**కరీంనగర్, జూన్ 17 (జనంసాక్షి):** కరీంనగర్ ప్రజల ఆరాధ్య దైవంగా విరాజిల్లుతున్న శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల త్రిశక్తి స్వరూపాలతో కొలువుదీరిన శ్రీ మహాశక్తి దేవాలయం షోడశ (16వ) వార్షికోత్సవ మహోత్సవాలకు సిద్ధమైంది. ఈనెల 19న నిర్వహించనున్న వార్షికోత్సవ వేడుకల కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరం గా అలంకరించారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వార్షికోత్సవ వేడుకలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించను న్నారు. ఈ వేడుకలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. జూన్ 18న విద్యారణ్య భారతి స్వామి కరీంనగర్‌కు చేరుకోనున్నారు. వార్షికోత్సవం సందర్భంగా జూన్ 19న తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించనున్నారు. ఉదయం 4.30 గంటలకు జగద్గురువుల కరకమలములచే శ్రీ లక్ష్మి గణపతి స్వామి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు, అనంత నాగేంద్ర స్వామివార్లకు మహాభిషేకాలు జరుగుతాయి. ఉదయం 8 గంటలకు స్వస్తి పుణ్యాహవాచనం, గణపతి పూజ, అఖండ దీపారాధన, సర్వతోభద్ర మండల పూజలతో పాటు లోకకల్యాణార్థం లక్ష్మి గణపతి హోమం, రుద్ర సహిత చండీ హోమం, పూర్ణాహుతి, మంత్రపుష్పం నిర్వహించను న్నారు. అనంతరం జగద్గురువుల అనుగ్రహ భాషణం, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుంది. ఒకే ఆలయ ప్రాంగణంలో శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు త్రిశక్తి స్వరూపాలుగా కొలువుదీరిన అరుదైన పుణ్యక్షేత్రంగా శ్రీ మహాశక్తి దేవాలయం ప్రసిద్ధి చెందింది. ఉత్తర తెలంగాణలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపు పొందిన ఈ ఆలయంలో దసరా శరన్నవరాత్రులు, వసంత పంచమి, మహాశివరాత్రి, శ్రావణ మాస ఉత్సవాలు, వినాయక నవరాత్రులు తదితర పర్వదినాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. వార్షికోత్సవ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

## టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి



**కరీంనగర్ బ్యూరో, జూన్ 17 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరంలో గంజాయి విక్రయిస్తూ, సేవిస్తున్న ముఠాను, సీపీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం చాకచక్యంగా పట్టుకున్నారు. నగరంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వావిలాలపల్లి ప్రాంతంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న నమ్మదగిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ నేతృత్వంలోని బృందం ఆకస్మిక దాడులు నిర్వహించిందని ఒక ప్రకటనలో టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. పోలీసుల తనిఖీల్లో గంజాయి విక్రయిస్తున్న ప్రధాన నిందితుడు బెజ్జంకి లోకేష్ (22), తండ్రి శ్రీనివాస్, కరీంనగర్ రూరల్ మండలం లోని గోపాలపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి భారీగా నిషేధిత పదార్థాలను, వాహనాలను-22 గంజాయి ప్యాకెట్లు, 4 గంజాయి చాక్లెట్లు,

- ఒక పల్సర్ ఎన్ ఏస్ 200 బైక్ (నెంబర్ టీఎస్ 08 హెచ్ హి 5509), 6 మొబైల్ ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**మరో ముగ్గురు వినియోగదారులు కస్టడీలోకి..**

ప్రధాన నిందితుడు లోకేష్‌తో పాటు ఒకే గదిలో ఉంటున్న మరో ముగ్గురు వ్యక్తులను పోలీసులు విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. తాము క్రమం తప్పకుండా గంజాయి సేవిస్తున్నట్లు సదరు యువకులు పోలీసుల విచారణలో అంగీకరించారని, ?పట్టుబడిన నిందితుడిని, స్వాధీనం చేసుకున్న గంజాయి, బైక్, మొబైల్ ఫోన్లను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి వంటి మత్తుపదార్థాల విక్రేతలపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా సీపీ హెచ్చరించారు.

## మానకొండూరు మండలంలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి

○6 అక్రమ ఇసుక డంపులు, 2 ట్రాక్టర్లు సీజ్ ○56కు పైగా ట్రాక్టర్ల లోడుల ఇసుక స్వాధీనం.. ○అక్రమ ఇసుక మాఫియాపై ఉక్కుపాదం ○మోపుతున్న పోలీసులు. ○పోలీస్ కమిషనర్ సీపీ గౌష్ ఆలం..



**కరీంనగర్ బ్యూరో, జూన్ 17 (జనంసాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వలను అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు మానకొండూరు మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్ది గ్రామ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన 6 భారీ ఇసుక డంపులను గుర్తించి సీజ్ చేశారు. అలాగే అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన 6 ఇసుక డంపుల్లో సుమారు 56కు పైగా ట్రాక్టర్ల లోడుల ఇసుక ఉన్నట్లు అధికారులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న ఇసుక నిల్వలు, ట్రాక్టర్లను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మానకొండూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాపై జిల్లా వ్యాప్తంగా నిరంతర నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై మైనింగ్ చట్టాలు, ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# చిగురుమామిడి తహసీల్దార్ రమేష్ బదిలీతో సంబరాలు..

## టపాసులు కాల్చి స్వీట్లు పంచిన బీస్పీ నాయకులు,రైతులు..





**చిగురుమామిడి జూన్ 17(జనంసాక్షి):** బహుజన్ సమాజ్ పార్టీ చిగురుమామిడి మండలం అధ్యక్షుడు ఎనగందుల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ ముద్దసాని రమేష్ బదిలీ కావడంతో ఎమ్మార్వో ఆఫీస్ ముందు టపాసులు పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. చిగురుమాడి మండలంలో అవినీతి,అక్రమాలు చేసిన ఆరోపణలు,భూమి రిజిస్ట్రేషన్లకు ఇండ్ల పర్మిషన్లకు నాలా కనెక్షన్లకు లంచాలు తీసుకొని భారీగా అవినీతి చేసిన ఆరోపనలు ఉన్నాయని, మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ అడ్డాగా చేసుకొని చాలా దొంగ పట్టాలు చేసినట్లు బిఎస్పి నాయకులు ఆరోపిం చారు. ఎమ్మార్వో పైన అనేక ఆరోపణలు ఉన్నాయి,ఎన్ని సార్లు పైఅధికారుల దృష్టికి తీసుకెల్లినా,పైఅధికారులకు పిర్యాదులు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎమ్మార్వో పైన కలెక్టర్ ఆఫీస్ కు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోలేదని ప్రభుత్వ అధికారుల అండ దండలతో ఒక్కో పార్టీ నాయకులను ఒక్కోలా చూసేవాడని అధికార పార్టీ నాయకులకు తొత్తుగా పని చేశాడని,అలాంటి అవినీతి అధికారి ట్రాన్స్ఫర్ అయినందుకు బహుజన్ సమాజ్ పార్టీలో ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి బోయినిబాబు,హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు,చిగురుమాడి మండల అధ్యక్షుడు ఎనగందుల శ్రావణ్ కుమార్, బిఎస్పి నాయకులు జేరిపోతుల వెంకటేష్,ములుగురి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు ఇంటింటికి ప్రచారం

## కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి



**వీణవంక జూన్ 17 (జనం సాక్షి)** వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంకలో ప్రభుత్వ జూనియర్ కళాశాల 2026- 27 విద్యా సంవత్స రానికి కళాశాలలో ప్రథమ సంవత్సరం లో విద్యార్థులకు చేర్పించడానికి ప్రిన్సిపాల్ రాజిరెడ్డి కళాశాల అధ్యాపక బృందం పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ అడ్మిషన్లు పెంచటానికి కృషి చేయుచున్నారు. కళాశాలలో గల మౌలిక వసతులను,బోధన అనుభవం గురించి వివరించుచున్నారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు వెంటనే ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేయుచున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# చైతన్య ఒకేషనల్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## డీఐఈవోకు ఫిర్యాదు

**బోధన్, జూన్ 17 ( జనంసాక్షి ) :** చైతన్య ఒకేషనల్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బుధవారం విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఎన్. బాల్ రాజ్ మాట్లాడుతూ, బోధన్ లోని చైతన్య కళాశాలలో కనీస సౌకర్యాలు లేకుండా అధిక ఫీజులు తీసుకుంటూ అడ్మిషన్ టైంలో విద్యార్థులకు స్కాలర్షిప్ పేరుమీద అడ్మిషన్ తీసుకొని చదువు పూర్తయిన తర్వాత టీసీలు బోనఫైడ్ మెమో లు కావాలని అడిగినప్పుడు పూర్తి ఫీజు చెల్లించాలని విద్యార్థులనుండి దౌర్జన్యంగా ఫీజులు వసూలు చేస్తున్న చైతన్య ఒకేషనల్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని కళాశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎంక్వైరీ చేసి కళాశాలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నవతే ప్రతాప్, రాజన్న, ఎండీ.మోసిన్, శ్రీకాంత్, రాజు, అవధుత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలందరూ ఈ-కేవైసీ చేయించుకోవాలి: సర్పంచ్ ప్రతిమ

రామగిరి జనం సాక్షి :

ప్రతి ఉపాధి హామీ కూలీ తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు సూచించారు. బుధవారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఉపాధి కూలీల ఈ-కేవైసీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రత్నాపూర్ గ్రామంలో మొత్తం 601 జాబ్ కార్డులు ఉండగా, 992 మంది కూలీలు నమోదై ఉన్నారని తెలిపారు. వీరిలో 445 జాబ్ కార్డులు ప్రస్తుతం యాక్టివ్‌గా ఉన్నాయని చెప్పారు. అలాగే 38 మందికి కొత్తగా జాబ్ కార్డులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. గ్రామంలో ప్రస్తుతం 97 మంది ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసుకునే లబ్ధిదారులందరూ తప్పనిసరిగా 90 రోజుల ఉపాధి పనులకు ఎన్ఎంఎంఎస్ ద్వారా మస్టర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. అలా




చేసిన వారికి రూ. 27,600 ప్రోత్సాహక నగదు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని వివరించారు. 2025?26 ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల ఉపాధి లక్ష్యాన్ని 62 మంది కూలీలు సాధించారని తెలిపారు. కొత్తగా జాబ్ కార్డులు కావాల్సిన వారు ఆధార్ కార్డు, ఎస్‌బీఐ/యూనియన్ బ్యాంక్/పోస్టల్ బ్యాంక్ ఖాతా వివరాలు (ఏదైనా ఒకటి), రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, దరఖాస్తు ఫారంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఎన్ఎంఎంఎస్ మస్టర్ల నమోదును సర్పంచ్ ప్రతిమ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఇన్‌చార్జ్ ఏపీఓ వరికోల్ల మౌనిక, టెక్నికల్ అసిస్టెంట్లు మల్కా అఖిల, గ్రామ కార్యదర్శి గంగుల సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద కొడప్గల్ లో ట్రాన్స్ఫార్మర్ చోరీ

**పెద్ద కొడప్గల్ జూన్ 17 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండల కేంద్ర శివారులో ట్రాన్స్ఫార్మర్ దొంగతనం జరిగినట్లు ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని జాతీయ ప్రధాన 161 రహదారి సర్వీస్ రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ను మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు, NH161 సిబ్బంది బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు క్రమం తప్పకుండా ట్రాన్స్ఫార్మర్లను గమనిస్తూ ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్, NH161 సిబ్బంది ఉన్నారు.

# సీతారాంపూర్ లో కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ

## 75లక్షలు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ లక్ష్మి మురహరి రెడ్డి..



**చిగురుమామిడి జూన్ 17(జనంసాక్షి):**

మండలంలోని సీతారాంపూర్,లంబాడిపల్లి గ్రామాల మధ్యలో కల్వర్టు నిర్మాణానికి సర్పంచ్ గోగూరి లక్ష్మి మురాహారి రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి కొబ్బరికాయలు కొట్టి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోగురి లక్ష్మిమురహరి రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సీతారాంపూర్,లంబాడిపల్లె గ్రామాల మధ్యలో నిర్మించే కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ చేయడంతో రైతులు,ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ 75లక్షలు మంజూరు చేసిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. వర్షాకాలంలో భారీ వరదలతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడం ప్రమాదకరంగా మారడంతో రైతులు చాలా అవస్థలు పడేవారని మంత్రి దృష్టికి తీసుకెళ్లగానే నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటామని సర్పంచ్ చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన కల్వర్టును నిర్మాణం చేసి వినియోగంలోకి తీసుకురావాలని సర్పంచ్ కోరారు. ఈ కల్వార్ట్ నిర్మాణంతో రెండు గ్రామాల ప్రజల,రైతుల కష్టాలు తీరనున్నాయని సర్పంచ్ దంపతులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలికోట రామ్మోహన్ చారి,వడ్డెర కార్పొరేషన్ వైస్ చైర్మన్ బత్తుల వెంకటేష్,పంచాయతీరాజ్ శాఖ ఏఈ నిరంజన్ రెడ్డి,ఉపసర్పంచ్ బొట్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తేలు వెంకన్న యాదవ్,వార్డు సభ్యులు మ్యాకల బొందయ్య,ఒంటెల స్వప్న,ముస్కుల కిష్టారెడ్డి,ముసాపురి రజిత,బొట్ల దివ్య,ఆసరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి,సంధి రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## అంజన్న సేవలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**మల్యాల జూన్ 17 (జనం సాక్షి)**

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామిని బుధవారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు ఆలయ సుపేరెండేంట్ ఉపాధ్యాయుల చంద్ర శేఖర్,అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఆలయ సుపేరెండేంట్ చంద్ర శేఖర్ శేషవస్త్రాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచారి కపిందర్, ఉపప్రధాన అర్చకులు చిరంజీవి,ముఖ్య అర్చకులు పెద్ద రాము,అభిలాశ్,శ్రీకాంత్,టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్,రాజేందర్ రెడ్డి లు ఉన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ తొలి కార్యవర్గ సమావేశం ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించాలి

– వాకర్ అధ్యక్షులు చొప్పరి సుమన్

సుల్తానాబాద్,జూన్ 17(జనంసాక్షి) : ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు ప్రతి వాకర్ భాగస్వామ్యం కావాలని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చొప్పరి సుమన్, ప్రధాన కార్యదర్శి నిట్టూరి శ్రీనివాస్ అన్నారు.

బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల తొలి సమావేశ నిర్వహించారు. ఈ సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షుడు చొప్పరి సుమన్, ప్రధాన కార్యదర్శి నిట్టూరి శ్రీనివాస్, అధ్యక్షత వహించగా, కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం భవిష్యత్ కార్యాచరణ, వాకర్లకు అందించాల్సిన సౌకర్యాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల నిర్వహణ, మైదానంలో పరిశుభ్రత పరిరక్షణ, ఉదయపు నడకకు వచ్చే వారికి అవసరమైన వసతుల కల్పన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. సంఘం అభివృద్ధికి ప్రతి సభ్యుడు సహకరించాలని, ప్రజలలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. ఓపెన్ జిమ్, రిపేర్ చేయించుటకై, రాబోయే రోజుల్లో యోగా కార్యక్రమం ఆరోగ్య పరీక్ష అవగాహన సదస్సులు నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో, అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు, కోశాధికారి, కార్యవర్గ సభ్యులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. వాకర్స్ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేసి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కామని శ్రీకాంత్, గౌరవాధ్యక్షులు అమిరిశెట్టి రాజలింగం, వైస్ ప్రెసిడెంట్, కందునూరి కుమార్, పల్ల సురేష్, జాయింట్ సెక్రెటరీ, ఎలిగేటి రమేష్, ముఖ్య సలహాదారులు, చిలగాని లక్ష్మణ్, మాదర బోయిన రాజేంద్రప్రసాద్, సాదుల సుగుణాకర్, సహాయ కార్యదర్శి లు కొలిపాక రవీందర్, కామని వెంకటేశం,భైరగోని ప్రభాకర్, ప్రచార కార్యదర్శి, సుంక వేణు, లీగల్ అడ్వైజర్, కోడెం అజయ్, సర్వోత్తమ్ రెడ్డి, గుడ్ల వెంకటేష్, కార్యవర్గ సభ్యులు, ఉల్లంగుల శ్రీనివాస్, బూడిద స్వామి, మద్దెల కొమురయ్య, సల్కం శ్రీనివాస్, శ్రీగిరి సుధాకర్ ఆరేపల్లి రాజు, దర్శనాల రామచంద్రశీ కొయ్యడ సంతోష్, సావనపెల్లి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక మానవత్వానికి పదవులు హోదాలు అవసరం లేదని నిరూపిస్తున్న మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య



వీణవంక జూన్ 17 (జనం సాక్షి)

వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉయ్యాల సారమ్మ అనారోగ్యంతో మంగళవారం రోజున మృతిచెందగా ఇట్టి విషయం తెలుసుకున్న రెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య మృతురాలి ఇంటికి వెల్లి మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పార్థివ దేహాన్ని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆర్థిక సహాయం నిమిత్తం మృతురాలి కుమారులు నాగరాజు,పర్శరామ్ లకు 2000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య,వారి వెంట వార్డ్ మెంబర్ గుంటి తిరుపతి,ఉయ్యాల రాజు,బొంగోని ఎల్లయ్య,పైడిమల్ల శ్రీనివాస్,గట్టు కుమార్,చింతల సుమన్,చింతల రాజు,యాదయ్య,శ్రీను. తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్రుల వలకు చిక్కిన భారీ కొండచిలువ

**ఇబ్రహీంపట్నం, జూన్ 17,(జనంసాక్షి)**

ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో గల ఊరడి కుంటలో గంగపుత్రులు చేపల వేట చేయగా, మగ్గిడి ముత్యం అనే మత్స్యకారుడి వలకు 8 అడుగుల కొండ చిలువ చిక్కనది. అప్రమత్తమైన మత్స్యకారులు వలను, కొండ చెరువును బయటకు తీశారు. భారీ కొండ చిలువను చూసి కొందరు భయాంళోనకు గురయ్యారు.






## ఆర్టీసీ విలీనాన్ని వెంటనే ప్రకటించాలి: ఇదురు వెంకన్న

**కరీంనగర్ టౌన్, జూన్ 17 ( జనంసాక్షి)**

తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేస్తూ ఉద్యోగుల అపాయింట్‌మెంట్ తేదీని ప్రకటించాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇదురు వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

2019లో ఆర్టీసీ కార్మికులు 55 రోజుల పాటు చేపట్టిన సమ్మెను అప్పటి ప్రభుత్వం అణచివేసిందని, ఈ పోరాటంలో 36 మంది కార్మికులు ఆత్మబలిదానాలు చేసుకున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, వేతన సవరణ, ఖాళీల భర్తీ, పనిభారం తగ్గింపు వంటి డిమాండ్ల కోసం నిరంతరం ఉద్యమిస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం గుర్తింపు సంఘం ఎన్నికల తర్వాతే విలీనం ఉంటుందని ప్రభుత్వం ప్రకటించడం కార్మికులను అయోమయానికి గురి చేస్తోందన్నారు. అన్ని కార్మిక సంఘాలు ముందుగా విలీనానికే మద్దతు తెలుపుతున్నందున ప్రభుత్వం గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియను నిలిపివేసి విలీన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు.జూన్ 18న జరిగే కేబినెట్ సమావేశంలో ఆర్టీసీ విలీనంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని ఉద్యోగుల గందరగోళానికి తెరదించాలని, ఆర్టీసీ ఉద్యోగులందరినీ ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింట్‌మెంట్ తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే మరో ఉద్యమానికి ఆర్టీసీ కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టేకు మల్ల సమ్మయ్య, బెజ్జంకి కాళిదాస్, కొమ్మ కొమురయ్య యాదవ్, ఎ. శ్రీనివాస్ రావు, బొడిగే మహేష్, జి. రమేష్, లక్ష్మణ్, వై.ఎస్. రెడ్డి, జి.ఎల్. నారాయణ, టి. సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్గో సేవల విభాగం కొత్త ప్రదేశానికి తరలింపు

**కరీంనగర్ టౌన్, జూన్ 17 ( జనం సాక్షి)**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కరీంనగర్ రీజియన్ పరిధిలో కార్గోడ లాజిస్టిక్స్ సేవలను వినియోగదారుల భద్రత దృష్ట్యా కరీంనగర్ బస్ స్టేషన్‌లోని ఆలైటింగ్ ప్లాట్‌ఫారాల వైపుకు మార్చినట్లు రీజనల్ మేనేజర్ బి. రాజు తెలిపారు. ఇప్పటివరకు కార్గో సేవలు బస్సులు బస్ స్టేషన్‌లోకి ప్రవేశించే మార్గం వద్ద నిర్వహించబడుతుండగా, వినియోగదారులు అదే మార్గంలో రాకపోకలు సాగించడం వల్ల భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు.ఈ నేపథ్యంలో వినియోగదారుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కార్గో విభాగాన్ని కొత్త ప్రదేశానికి తరలించినట్లు పేర్కొన్నారు. కార్గో మరియు లాజిస్టిక్స్ సేవలను వినియోగించుకునే వారు ప్రయాణికుల ప్రవేశ ద్వారం ద్వారా బస్ స్టేషన్‌లోకి వచ్చి సంబంధిత సేవలను పొందాలని ఆయన సూచించారు. ఈ మార్పుతో వినియోగదారులకు మరింత సురక్షితమైన వాతావరణంలో సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## పెళ్లిరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

సుల్తానాబాద్,జూన్ 17(జనంసాక్షి) : మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవకులు,తాళ్ళపల్లి మనోజ్ గౌడ్,శ్రీలత పెళ్ళిరోజు సందర్భంగా అభిమానులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. హంగు ఆర్భాటాలకు పోకుండా,అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అంటూ అభిమానులు మానసిక పునరావాస వికలాంగుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ఆదర్శంగా నిలిచారు.బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ శ్రీలత పెళ్లి రోజు పురస్కరించుకొని మానసిక వికలాంగుల కి , రోడ్ పైన నివసించే,యాచకులకి చికెన్ బిర్యాని తో భోజనం పెట్టి తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ చేసే ఎన్నో సేవా కార్యక్రమాలకి వారినీ ఆదర్శంగా తీసుకొని ఈ కార్యక్రమం చేస్తున్నట్టు అభిమానులు తెలిపారు.ఆ భగవంతుడు మనోజ్ కు అష్ట ఐశ్వర్యాలు ఇవ్వాలని కోరుకుంటూ, వారు భవిష్యత్ లో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని, ఉన్నత స్థాయిలో ఉండాలని అభిమానంతో ఈ అన్నదాన కార్యక్రమం చేస్తున్నట్టు మనోజ్ గౌడ్ అభిమానులు తెలిపారు.ఈ, సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ గత 20 సంవత్సరాలుగా పెద్దపల్లి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, నిరుపేదలకు, యువకులకు, విద్యార్థులకు అండగా ఉంటూ ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉంటున్నారని కొనియాడారు. ఆపద వస్తే సుల్తానాబాద్ మండలంలో తాళ్లపల్లి మనోజ్ గౌడ్ గుర్తుకు వస్తారని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అలాంటి మనసున్న మంచి మనిషి తాళ్లపల్లి మనోజ్ గౌడ్ శ్రీలత పెళ్లిరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ఆనందంగా ఉందని అభిమానులు తెలిపారు.ఈ,కార్యక్రమంలో దేశెట్టి రమేష్, సమీర్, చోటు,ఫరీద్, అకీల్, మొక్వీద్ ,పొన్నాల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.





## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి:ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్

**ముత్తారం జూన్ 17(జనంసాక్షి)**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్... అన్నారు. బుధవారం ముత్తారం మండలం హరిపురం గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు.సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని,డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని, ఎవరైనా తల్లిదండ్రులు ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు.అనంతరం మొదటి సారి హరిపురం గ్రామానికి వచ్చిన ముత్తారం రామగిరి ఎస్సై లను స్థానిక సర్పంచ్ మెంగని సమత తిరుపతి గ్రామస్తులు కలసి ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్సై శ్రీనివాస్,మంథని ఎస్సై రమేష్, ఏ ఎస్సై లు దేవేందర్, చంద్రమౌళి,శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ సురేష్ పోలీస్ సిబ్బంది రాజ్ కుమార్,వేంకట్ రెడ్డి,శ్వేత,సౌజన్య,రజిత, అనూష, గోపాల్,రాజు,సదవాలి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన ప్రచార కార్యక్రమం

**ధర్మపురి జగిత్యాల జిల్లా జూన్ 17(జనంసాక్షి):**

ఈరోజు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక వాసవి ఫంక్షన్ హాల్లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా నాయకులు మాట్లాడుతూ..భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలను భాగంగా యువ సమ్మేళనాలు మేధావుల సదస్సులు దేశంలో నరేంద్ర మోడీ గారు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు దేశ ప్రజలకు అందరికీ తెలియజేయాలని అందులో భాగంగా రేపు కోరుట్ల సంగయ్య ఫంక్షన్ హాల్ లో మేధావుల సదస్సు ఈ నెల 22న జగిత్యాల జిల్లా కేంద్రంలో వికేఆర్ ఫంక్షన్ హాల్లో యువ సమ్మేళనం వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందిఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, కార్యదర్శి బెజ్జారపు లవన్ కుమార్, బీజేవైఎం కార్యక్రమ కో కన్వీనర్ పూదరి పవన్, సీనియర్ నాయకులు పల్లెర్ల సురేందర్,పట్టణ ప్రధాన కార్యదర్శిలు తిరుమందాస్ సత్యనారాయణ, సంఘీ మాధవ్, పట్టణ ఉపాధ్యక్షులు సుంకు మధుసూదన్, బీజేవైఎం నాయకులు మండలోజి సూరజ్, ఆనందాసు నవీన్ , సోషల్ మీడియా ఇన్చార్జి కాసెట్టి హరీష్, తదితరులు పాల్గొన్నారు.





## జనగామ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ చైర్మన్, కమిషనర్ల ప్రత్యేక పూజలు..

గోదావరిఖని, జనంసాక్షి :

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ జనగామ గ్రామంలోని శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, కమిషనర్లు పర్వీన్ కుమార్, భూపాల్, పి.వి. శ్రీనివాసరావు, అయోధ్య రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ తోకల శ్యామని రమేష్ ఆధ్వర్యంలో కమిషన్ చైర్మన్, కమిషనర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామ పెద్దలు ఆలయ చారిత్రక నేపథ్యం, విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గురించి వారికి వివరించారు. ఆలయ చరిత్రను ఆసక్తిగా తెలుసుకున్న కమిషన్ సభ్యులు దేవాలయ అభివృద్ధిపై ప్రశంసలు వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేష్ శర్మ, గ్రామ పెద్దలు నడిపెల్లి గోపాల్ రావు, ఏలేశ్వరం శ్రీనివాస్, అరెళ్ల రవితేజ, జనగామ బద్రి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని కమిషన్ సభ్యులు ఆకాంక్షించారు.

## ఎర్ధండి యువకుల సాహసోపేత సహాయం

### నీటిలో పడిపోయిన బంగారు ఉంగరం వెలికితీత: అభినందించిన గ్రామస్తులు

**ఇబ్రహీంపట్నం, జూన్ 17,(జనం సాక్షి )**

మెట్ పల్లి పట్టణానికి చెందిన అరుణ్ దంపతులు మండలంలోని ఎర్ధండి గోదావరి నదిలో లో పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకోగ వారి చేతి వేలి కి గల పతానపు ఉంగరం నీటి లో పడిపోయింది. అకస్మాత్తుగా జరిగిన సంఘటనకు భక్తురాలు, కుటుంబ సభ్యులు కన్నీంటి పర్యాంతం అయ్యారు. దానిని గమనించిన అక్కడికి స్నానము చేయడానికి వచ్చిన ఎర్ధండి గ్రామ యువకులు వారి భాధను అర్థం చేసుకొని సుమారు గా 2 గంటలకు పై బడి శ్రమించి నీటిలో పడి పోయిన ఉంగరాన్ని వెతికి తీసి అరుణ్ దంపతులకు అందించారు. అనంతరం అరుణ్ దంపతులు ఆ యువకులకి కృతజ్ఞతలు తెలిపి, వారి సహాయానికి గుర్తుగా ఆ యువకులకు డబ్బులు ఇవ్వబోగా, యువకులు సున్నితంగా తిరస్కరించి తమ నిజాయితీ ని చాటుకున్నారు. ఇట్టి సాహోసోపేత సహాయం లో పాల్గొన్న పెంబి నకుల్,చల్లగరిగే రోహిత్, బర్లపాటి విశ్వేశ్వర్,చిలుకూరి రామ్ చరణ్,పెంబి శశి,నలిమేల మోక్షిత్,బర్లపాటి శ్రీ చరణ్, లను గోదావరికి వచ్చిన భక్తులు, గ్రామస్తులు, ఎండోమెంట్ అధికారులు ప్రశంసించారు. వీరి నిజాయితీ గుర్తించిన ఆలయ కమిటీ చైర్మన్ నాచుపల్లి రాజ్ కుమార్, సర్పంచ్ కల్లెడ గంగాధర్ పలువురు నాయకులు గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యువకుల సహాయం



అభినందనీయమని , ఇలాంటి యువకులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కల్లెడ నవీన్, కల్లెడ శ్రీనివాస్, నాయకులు దాసరి చిన్న రాజన్న, దాసరి రాజేందర్, గూడూరు గంగాధర్, జిపి సిబ్బంది నీరటి రతన్, శేర గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడులలో చేర్పించాలి

## ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 17: జనం సాక్షి**



భావి తరాలకు బంగారు భవిష్యత్తు అందించాలనే సమున్నత ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా సర్కారు బడులలో నాణ్యమైన విద్యా బోధనను అందించడంతో పాటు మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చేందుకు చిత్తశుద్ధితో కృషి కొనసాగుతోందని తెలిపారు. మోపాల్ మండలం బోర్గాం(పి) జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సందర్శించారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు ప్రవేశం కల్పించేందుకు తల్లిదండ్రులు పోటీ పడుతుండడాన్ని గమనించిన కలెక్టర్ వారితో భేటీ అయ్యారు. తమ పిల్లలను ప్రైవేటు బడుల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపడంతో కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు స్కూళ్ళలో ఫీజుల భారం ఎక్కువగా ఉండడమే కాకుండా, ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తుండడంతో సర్కారు బడిలో తమ పిల్లలను చేర్పిస్తున్నామని తల్లిదండ్రులు పేర్కొనగా, ఈ విషయాలను వివరిస్తూ మిగితా వారిని కూడా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు దీటుగా మంచి ఫలితాలు సాధిస్తున్నాయని, పదవ తరగతిలో 87 శాతం సగటు ఉత్తీర్ణత సాధించిన బోర్గాం(పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటును ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుని చక్కటి భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. నాణ్యమైన విద్యా బోధనతో పాటు, అన్ని మౌలిక సదుపాయాలు కలిగిన ప్రభుత్వ బడులలో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు చొరవ చూపుతున్నారని అన్నారు. ఇదివరకు పేద కుటుంబాల పిల్లలు ప్రభుత్వ బడులలో చదువుకుంటారనే భావన ఉండేదని, ప్రస్తుతం ఆర్థిక స్థోమత కలిగిన వారు కూడా నాణ్యమైన విద్య కోసం వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తుండడం శుభ పరిణామమని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోటీ తత్వాన్ని పెంపొందించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులలో విద్యా ప్రమాణాలు, బోధనను మెరుగుపరుస్తోందని, ఉపాధ్యాయులకు బోధనా సామర్థ్యాలను పెంపొందేలా శిక్షణ తరగతులను నిర్వహిస్తోందని గుర్తు చేశారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు,, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తోందని అన్నారు. బోర్గాం(పి) పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోవడంతో, బడికి ఆనుకుని ఉన్న స్థలాన్ని సేకరించి పాఠశాలను మరింతగా విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయా తరగతులను సందర్శించి విద్యార్థిని, విద్యార్థుల బోధనా సామర్థ్యాన్ని పరిశీలించి, బహుమతులు అందజేశారు. బాలబాలికలకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్, మోపాల్ తహసిల్దార్ రేఖ, ఎం. ఈ. ఓ సాయిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ తదితరులు ఉన్నారు.



# 5.25 కోట్ల నిధులను మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, ( జనంసాక్షి) :**

మంథని నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ చూపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మౌలిక వసతుల కల్పన కోసం ఏకంగా రూ. 5 కోట్ల 25 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదల వంటి అత్యవసర అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, పాలకుర్తి మండలాలకు చెందిన పలు గ్రామాలకు ఈ నిధులు కేటాయించబడ్డాయి. మంథని మండలంకు రూ. 2 కోట్ల 55 లక్షలు, రామగిరి మండలంకు రూ. 90 లక్షలు, ముత్తారం మండలంకు రూ. కోటి రూపాయలు, (పంచాయతీ భవనంతో కలిపి), కమాన్‌పూర్ మండలంకు రూ. 60 లక్షలు, పాలకుర్తి మండలంకు రూ. 20 లక్షలు మంజూరు అయ్యాయి. మంథని నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో సైతం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడంపై స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని గ్రామ సర్పంచులు తెలిపారు. ఈ నిధులు గ్రామాల రూపురేఖలను మార్చనున్నాయని వారు పేర్కొన్నారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్థానిక అధికారులు తెలిపారు.

# ఇంద్రమ్మ ఇళ్ళు డబ్బులు తప్పితం చేసి మళ్ళీ అకౌంట్లో జమ

**కథలాపూర్, జూన్ 17(జనం సాక్షి )**



వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ కోరుట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి, కథలాపూర్ ఎస్సై బుధవారం రోజు వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఆర్డీవో కి చెప్పగా ఆర్డీవో వెంటనే బ్యాంక్ అధికారులతో మాట్లాడి సురుపాక చిన్న లక్ష్మి వైఫ్ సురుపాక చందర్ఆ అకౌంట్లో కట్ చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు డబ్బులు ఒక లక్ష రూపాయలు తిరిగి సూరుపాక చిన్న లక్ష్మి అకౌంట్లో జమ చేయడం జరిగింది. సురుపాక చిన్న లక్ష్మి గారు బడుగు బలహీన వర్గాల జిల్లా అధ్యక్షులు యాగండ్ల రమేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములడ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ అన్నకి గౌరవనీయులైన రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ కి హృదయపూర్వక కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఒక గరీబ్ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సురపాక చిన్న లక్ష్మి ఇల్లు మల్ల నిలబెట్టినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ కి ప్రతనిరుద్యోగులపై లాఠీచార్జి చేయడం దారుణం.

# సిరిసిల్లలో బీ,ఆర్,ఎస్వీ నిరసన:నిరుద్యోగులపై కేసులు ఎత్తివేయాలి

## బి,ఆర్,ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్

**సిరిసిల్ల టౌన్ జూన్ 17 ( జనం సాక్షి)**

రాష్ట్రంలో ఉద్యోగాల కోసం పోరాడుతున్న నిరుద్యోగ యువతపై ప్రభుత్వం అమానుషంగా లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ బీ,ఆర్,ఎస్వీ, ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు నిరుద్యోగులపై లాఠీలు ఝుళిపించడం దురదృష్టకరమన్నారు. తమ హక్కుల కోసం ప్రశ్నించిన యువతపై కేసులు నమోదు చేయడం, లాఠీచార్జ్‌కు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. నిరుద్యోగులపై నమోదు చేసిన కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని, రాష్ట్రంలోని ఖాళీ పోస్టుల భర్తీకి స్పష్టమైన షెడ్యూల్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పించకుండా వారి గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగులపై లాఠీలు కాదు, ఉద్యోగాలు ఇవ్వాలి, అని ఆయన పేర్కొన్నారు. యువత హక్కుల సాధన కోసం బీ,ఆర్,ఎస్వీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి వినయ్ కుమార్, ఎం,డి,అజ్జు, బల్యాల ప్రవీణ్,శశి,ఎస్.కె జుమీర్, శివ, అనిరుద్, రాజు, నరేష్, రవి, రాము తదితరులు పాల్గొన్నారుయ్యేక కృతజ్ఞతలు తెలుపుతూ కదా మీకు రుణపడి ఉంటాం.

# జిల్లాలో అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలను మూసివేయాలి

## విద్యార్థి సంఘాల డిమాండ్

**బోధన్, జూన్ 17 ( జనంసాక్షి ) :**



నిజామాబాద్ జిల్లాలో అనుమతి లేని ప్రైవేటు పాఠశాలలను మూసివేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ఆర్ డ బి గెస్ట్ హౌస్ లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, జిల్లాలో చాలా చోట్ల ప్రభుత్వ అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లాగా పుట్టుకస్తున్న ప్రైవేట్ పాఠశాలలు జిల్లా మరియు మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నారన్నారు. కనీస సౌకర్యాలు లేకుండా పక్క భవనాలు లేకుండా రేకుల రూమ్ లలో,క్లాస్ రూమ్ లు నిర్వహించడం వలన వర్షాకాలంలో ఎండాకాలంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.. అరకొర అసౌకర్యలలో విద్యను ఏ విధంగా బోధిస్తారో తెలియని పరిస్థితి. మరికొన్ని స్కూల్లలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు, మంచినీటి సౌకర్యాలు లేవని, 80 శాంతం పాఠశాలలకు గ్రౌండ్ సౌకర్యం లేదు అయినప్పటికీ విద్యాశాఖ యంత్రాంగం పట్టించుకోకుండా విద్యావ్యవస్థను గాలికి వదిలేసినట్టుగా చోద్యం చూస్తున్నారన్నారు. జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే మండలాలల్లో ఎంఈఓ ఆఫీసులు జిల్లాల్లో డిఇఓ ఆఫీస్ ల ముట్టడికైనా సిద్ధమవుతామని విద్యార్థి సంఘాలుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నవాతే ప్రతాప్ ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు నాగరాజు పిడిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్,ఏ ఎఫ్ డి ఎస్ అధ్యక్షులు ఎండీ మోసిన్ టి ఎస్ పి అధ్యక్షులు శ్రీకాంత్, రాజు, అన్న అవధుత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై సమావేశం నిర్వహించిన మండల వైద్యాధికారులు

**కథలాపూర్ జూన్ 17( జనం సాక్షి )**



కథలాపూర్ మండల కేంద్రంలోని లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కథలాపూర్, అంబారిపేట ఓల్డ్ పీహెచ్ సి ల వైద్యాధికారులు డా. పి. సింధూజ మరియు డా. జి. రచన ఆధ్వర్యంలో సీజనల్ డిసీజెస్, డయేరియా , పల్స్ పోలియో, ఎన్ డి డి కార్యక్రమాలపై మండల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించనైనది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం. శంకర్, వైద్యాధికారులు డా. సిందూజా,డా. రచన మరియు కథలాపూర్ సి హెచ్ ఓ. టీ.వేణుగోపాల్, అంబారిపేట్ హెచ్ ఈ ఓ తిరుమల శ్రీధర్ మరియు మండలంలోని కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి బాలల హక్కుల ప్రజా వేదిక

కరీంనగర్ టౌన్, జూన్ 17 ( జనం సాక్షి)



తెలంగాణలో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి వాటి సంఖ్యను తగ్గించే ఆలోచనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నిర్ణయం గ్రామీణ, పేద, దళిత, గిరిజన విద్యార్థుల విద్యాహక్కును దెబ్బతీసే ప్రమాదం ఉందన్నారు.విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం విద్యార్థులకు సమీపంలోనే పాఠశాలలు అందుబాటులో ఉండాలని పేర్కొన్న ఆయన, ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల కొనసాగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం పెంచేలా పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు.ఎన్నికల సమయంలో విద్యకు 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని గుర్తు చేసిన సుభాష్ చంద్రబోస్, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యారంగం వ్యాపారీకరణ దిశగా సాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రజాసంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల రద్దు ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు.

## తెలంగాణ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి సుంకరి సంపత్

కరీంనగర్ టౌన్, జూన్ 17 ( జనంసాక్షి)

ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.జూన్ 20, 21, 22 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభల్లో గత మూడు సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పోరాటాలను సమీక్షించడంతో పాటు, కేంద్ర?రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు.మహాసభల ప్రారంభ సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. అలాగే తదుపరి సమావేశాల్లో తమ్మినేని వీరభద్రం, రాజ్యసభ సభ్యుడు శివదాసన్,




ఏఐఏడబ్ల్యుయు జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ తదితరులు పాల్గొని ప్రసంగించనున్నట్లు వెల్లడించారు.ఉపాధి హామీ చట్టం, కార్మిక హక్కులు, వ్యవసాయ రంగ సమస్యలు, పెరుగుతున్న ధరలు, కార్పొరేట్ అనుకూల విధానాలపై దేశవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని సుంకరి సంపత్ పేర్కొన్నారు. రాష్ట్ర మహాసభలు ఈ పోరాటాలకు వేదికగా నిలుస్తాయని అన్నారు.ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి మాతంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ ముగింపు

కరీంనగర్ టౌన్, జూన్ 17 ( జనంసాక్షి)

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఆధునిక సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'అన్న అక్క మెంటార్షిప్' టీచింగ్ ఇంటర్న్షిప్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల 'ఏఐ మరియు డిజిటల్ లెర్నింగ్' శిక్షణ కార్యక్రమం ఘనంగా ముగిసింది.ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపల్ నితిన్ పాఠక్ మాట్లాడుతూ, నోడల్ అధికారులు, అధ్యాపకులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ అందించినట్లు తెలిపారు. శిక్షణ పొందిన అధ్యాపకులు ఈ నెల 21 నుంచి 25 వరకు డిగ్రీ ఐదో సెమిస్టర్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.మాస్టర్ ట్రైనర్ ఎం. మురళీ మోహన్ రెడ్డి ఏఐ టూల్స్, డిజిటల్ లెర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, సురక్షిత సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించారు. నోడల్ అధికారులు మధు రాజేష్, డాక్టర్ ఎం. మల్లారెడ్డి, ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ జూలై 1 నుంచి శిక్షణ పొందిన విద్యార్థులు వివిధ పాఠశాలల్లో 30 గంటలపాటు శిక్షణ అందిస్తారని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి. రాజయ్య, డాక్టర్ కదారు సురేందర్ రెడ్డి, డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, కెప్టెన్ రేళ్ళ సంజీవ్, డాక్టర్ ఆర్. స్వరూప రాణి, డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, హర్ జ్యోత్ కౌర్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ఆర్టీసీ డిపో కొత్త డీఎంగా చల్లా కవిత రెడ్డి బాధ్యతలు స్వీకరణ .. - ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం..

గోదావరిఖని, జనంసాక్షి :



గోదావరిఖని ఆర్టీసీ డిపోకు కొత్త డిపో మేనేజర్ (డీఎం)గా చల్లా కవిత రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ డిపో సేవలను మరింత మెరుగుపరచడం, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రవాణా సౌకర్యాలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.డిపో పరిధిలో బస్సు సర్వీసులను పెంపు, సమయపాలన పాటించడం, గ్రామీణ ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు. అలాగే సిబ్బంది సమస్యలు, వాహనాల నిర్వహణ, ప్రయాణికుల సౌకర్యాలపై నిరంతర పర్యవేక్షణ చేస్తామని చెప్పారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా రూట్లను సవరించడం, విద్యార్థులు, ఉద్యోగుల రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం కోసం చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. గోదావరిఖని డిపోను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమని ఆమె అభ్యర్థించారు.

## భిక్కనూర్ గ్రామ పంచాయతీకి రూ.10 లక్షల విలువైన చెత్త తరలింపు వాహనం వితరణ

### కే.జే.ఎల్ పాల్ట్రీస్ ఎండీ శ్రీనివాస్ రాజుకు సన్మానం

భిక్కనూరు జూన్ 17 (జనం సాక్షి):



భిక్కనూరు గ్రామ పరిధిలోని కే.జే.ఎల్ పౌల్ట్రీస్ యాజమాన్యం తమ పరిశ్రమల సామాజిక బాధ్యతలో భాగంగా భిక్కనూరు గ్రామ పంచాయతీకి సుమారు పది లక్షల రూపాయల విలువ చేసే చెత్త తరలింపు వాహనాన్ని (గార్బేజ్ టిప్పర్) ఈరోజు బహుకరించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు,స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనలో భాగంగా ఈవాహనాన్ని వారు అందజేశారు.భిక్కనూరు గ్రామ అభివృద్ధికి, పారిశుధ్య నిర్వహణకు తమవంతుగా ఇంతటి భారీ సహాయాన్ని అందించినందుకు గాను కే.జే.ఎల్ పౌల్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రాజుని ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.సర్పంచ్ బాల్యాల రేఖ సుదర్శన్,ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు గజ్జె వేణు,పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి,కలిసి శ్రీనివాస్ రాజుకి శాలువా కప్పి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేఖ మాట్లాడుతూ "గ్రామ పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి కే.జే.ఎల్ పౌల్ట్రీస్ యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయం.ఈవాహనం ద్వారా గ్రామంలోని చెత్తను సేకరించి,సకాలంలో తరలించడానికి ఎంతో వీలు కలుగుతుంది.వ్యాపారాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న శ్రీనివాస్ రాజుకి గ్రామప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు"అని తెలియజేశారు. ఈకార్యక్రమంలోయువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ లోకి చేరికలు

రామగిరి, ( జనంసాక్షి ) :

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిల్ల గ్రామానికి చెందిన యువకులు గద్దం సంతోష్, గద్దం వెంకటేష్, వారితో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి రాజలింగు తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మల్యాల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందీప్ అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

మల్యాల జూన్ 17 (జనంసాక్షి)



మల్యాల ఎస్సైగా బుధవారం సందీప్ బాధ్యతలు స్వీకరించారు. ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందీప్ ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రం కప్పి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. కొడిమ్యాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సందీప్ మల్యాలకు,మల్యాలలో ఎస్సై నరేష్ కొడిమ్యాలకు బదిలీ అయ్యారు.

## సంస్కృతీ, సంప్రదాయాలకు బొడ్రాయి ప్రతీక:మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూరు జూన్ 17 (జనం సాక్షి) :

బొడ్రాయి ప్రతిష్ఠాపన తెలంగాణ సంస్కృతిలో భాగమని, ఇది గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం మానకొండూర్ మండలం ఖాదర్‌గూడెం గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వీక్షించి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... బొడ్రాయి ప్రతిష్ఠాపన తెలంగాణ ఆచారమని, తెలంగాణ సంస్కృతిలో బొడ్రాయికి ప్రత్యేక స్థానం ఉందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ఖాదర్‌గూడెం గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐకమత్యంతో జీవించాలని,



ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఆర్థిక సౌభాగ్యం వెల్లివిరియాలని ఆయన కోరుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. యువత మంచి మార్గంలో నడుస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, ఖాదరగూడెం గ్రామ సర్పంచ్ కనవేణి అక్షయ శ్రీనివాస్, ఉప సర్పంచు శ్రీలత-రాజేశ్, మాజీ సర్పంచ్ సంటి చంద్రయ్య, పార్టీ నాయకులు కొండ్ర సురేశ్,కనకం కుమార్, జిల్లెల చంద్రయ్య, వంగ పెద్ద రాయమల్లు, ఆకునూరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కళాశాల హాస్టళ్లను ప్రారంభించాలి ఎస్ఎఫ్ఐ డిమాండ్

**కరీంనగర్ టౌన్, జూన్ 17 ( జనంసాక్షి)**

కరీంనగర్ పట్టణంలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నూతన ఎస్సీ పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లను తక్షణమే ఏర్పాటు చేసి, దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి వసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఎస్సీ సంక్షేమ శాఖ డీడీ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఎండీ అజామ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణకు కరీంనగర్ ప్రధాన విద్యా కేంద్రంగా మారుతున్నప్పటికీ హాస్టల్ వసతులు సరిపోక పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న హాస్టళ్లలో గదుల కొరత కారణంగా విద్యార్థులు ఇరుకుగా నివసిస్తుండగా, సీట్లు లభించని వారు ప్రైవేట్ హాస్టళు ,, గదుల్లో అధిక అద్దెలు చెల్లిస్తూ ఆర్థిక భారం మోస్తున్నారని తెలిపారు.గత మూడు సంవత్సరాలుగా కొత్త హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని అధికారులు హామీలు ఇస్తున్నప్పటికీ అమలు జరగలేదని విమర్శించారు. మూతపడిన ప్రీ-మెట్రిక్ హాస్టల్ భవనాలను పోస్ట్-మెట్రిక్ హాస్టళ్లుగా మార్చి రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే కొత్త కళాశాల హాస్టళ్లను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో సంక్షేమ శాఖ స్పందించకపోతే మంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, ఇషాక్, సహాయ కార్యదర్శి ఆకాష్, నాయకులు సందేశ్, సాయి, సంజన తదితరులు పాల్గొన్నారు.



## పేదల కల సాకరానికి ప్రజా ప్రభుత్వ సహకారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి

**ముస్తాబాద్ జూన్ 17( జనం సాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని పోతుగల్ గ్రామంలో తాటకర్ల పద్మ గార్ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన నాయకులు.రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణి కార్యక్రమంలో అర్హులందరికీ ఇండ్ల పంపిణి చేయనున్నట్లు వెల్లడి.నిరుపేదల స్వంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడి.నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించిన లబ్ధిదారులకు కెకే మహేందర్ రెడ్డి గారి చిరు కానుక నూతన పట్టు వస్త్రాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపిన నాయకులు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డిలకు ధన్యవాదములు తెలిపిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్,ఆరుట్ల మహేష్ రెడ్డి,పోతుగల్ గ్రామ అధ్యక్షులు అనమేని రాజు, ఉపసర్పంచ్ కోలా కృష్ణ, మాజీ ఎంపీటీసీ బాలకిషన్ మామిండ్ల ఆంజనేయులు,కిరణ్, చెంద్రమౌళి, కేసుగాని రాజయ్య,బండారి సాయి, తాటకర్ల మహేష్,తాటకర్ల

## కృత్రిమ మేధస్సు ద్వారా ఉద్యోగావకాశాలు

### ప్రిన్సిపల్ డాక్టర్ కే.వేంకయ్య ప్రకటన



**మెట్ పల్లి, జూన్ 17(జనంసాక్షి)**

కృత్రిమ మేధస్సు ద్వారా ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతాయని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య ప్రకటించారు.అక్క - అన్న మెంటర్షిప్ ప్రోగ్రాం లో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజున కృత్రిమ మేధస్సు - డిజిటల్ లెర్నింగ్ అన్న అంశంపై అవగాహన కార్యక్రమం ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ, భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు ద్వారా ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతా యని, ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మాస్టర్ ట్రైనర్ ఎస్ సందీప్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం అమ్మ - అక్క మెంటార్షిప్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఫ్యాకల్టీ మెంటర్స్ టీ.దేవన్న, బి.రాజేందర్, ఏ.మనోజ్ కుమార్ లతోపాటు బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు

**ముత్తారం జూన్ 17(జనంసాక్షి)**



గ్రామ పంచాయతీల అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయడంపై ముత్తారం మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత కొంతకాలంగా నిధుల కొరతతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు.మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలానికి కోటి రూపాయల నిధులను మంజూరైనాయని అయన తెలిపారు.మండల సమస్యలపైన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు మండలంలోని సమస్యలను వివరించడంతో గ్రామంలో అంతర్గత రోడ్డు సమస్యలు భవనాలు వసతుల శాశ్వత తీర్చడం కోసమే మంత్రి ఆధ్వర్యంలో మండలానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.మండల అభివృద్ధికి నిధులు మంజూరుకు సహకరించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్ వివిధ గ్రామాల సర్పంచుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్ వితరణ

**ముస్తాబాద్ జూన్ 17 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండలం రామలక్ష్మపల్లె గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దుంపుల భానుచందర్ రెడ్డి చిన్నపరుస్తుంది చదువుకున్న పాఠశాలకు కంప్యూటర్ అందించారు. పుట్టిన ఊరుకు అప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ నెమరేసుకున్న భానుచందర్ ఊరికి ఎంత చేసిన తక్కువని అంటూ నాకు తోచిన సాయం అందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటగిరి ఎల్లవ్వ ఎల్లయ్య, మాజీ సర్పంచ్ బొమ్మ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ పాక రామస్వామి, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పంచాయితీ పాలకవర్గం పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష

**గోదావరిఖని, జనంసాక్షి :**



రామగుండం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన ట్రాఫిక్ పోలీసులు నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో ఒక వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. ఈ కేసును కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయస్థానం సదరు వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించింది.రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని గోదావరిఖనిలోని ప్రిన్సిపల్ కోర్టు మేజిస్ట్రేట్ వెంకట్ సచిన్ రెడ్డి ఎదుట హాజరుపరచగా, విచారణ అనంతరం న్యాయమూర్తి అతనికి 3 రోజుల జైలు శిక్ష విధించారు. శిక్ష అనంతరం అతడిని ××కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఇది వాహనదారుడి ప్రాణానికే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం కొనసాగుతుందని హెచ్చరించారు.అలాగే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని చట్టబద్ధ పత్రాలను వెంట ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించరాదని, అతివేగంగా వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి నియమాలను గౌరవించాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తారని, రహదారి భద్రత అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి..

### రూ.30 వేల ఆర్థిక సహాయం అందించిన హరీష్ రెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :**

శ్రీపాటి అభయాంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి పనుల కోసం ఆలయ కమిటీ అధ్యక్షులు నడిపెల్లి గోపాలరావు, జనగామ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామల,రమేష్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన దేవాలయ అభివృద్ధి కోసం రూ. 30వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు సనాతన ధర్మ పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నీలం సంజీవ్ పటేల్, ఆరేళ్ల రవితేజ, పోలాడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి స్థానిక ప్రజలు, దాతలు ముందుకు రావాలని వారు కోరారు.

